

నాగర్‌కర్నూల్‌లో భద్రతా కేంద్రానికి చేరుకున్న ఈవీఎంలు



బిజినేపల్లిలో పోలింగ్ స్టేషన్‌లో క్యూ లైన్..



ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ



తాడూరులోని జూనియర్ కళాశాలలో క్యూలో వేచి ఉన్న ఓటర్లు

# ముగిసిన ఎన్నికల సమరం

నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఆయా మండలాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో చిన్నచిన్న గొడవలు తప్ప ఎన్నికలు సాఫీగా సాగాయి. కాగా పాలెం గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ పరిశీలించారు. తాడూరు మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. తిమ్మాజిపేట మండలంలో 74.72 శాతం పోలింగ్ నమోదైంది. మారేపల్లి, ఆవంచ గ్రామాల్లో ఈవీఎంలు మోరాయించడంతో గంటకుపైగా పోలింగ్ నిలిచిపోయింది. బుద్దసముద్రంలో ఈవీఎంపై ఒక పార్టీ గుర్తుపై ఇంక్ అంటించారని ఆందోళన చేశారు. తిమ్మాజిపేట,బండమీదితండా,ఆర్‌సీతండా తదితర గ్రామాలలో కొంత సేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది.పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. తెలకపల్లి మండలంలో అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగాజ రిగింది.

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



పాలెంలో పోలింగ్ కేంద్రాన్నిపరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి



నాగర్‌కర్నూల్‌లో పోలింగ్ స్టేషన్‌లో బారులు దీరిన ఓటర్లు



నాగర్‌కర్నూల్‌లో చంటిపాపతో పోలింగ్ స్టేషన్‌లో వెళ్తున్న ఓటరు



నాగర్‌కర్నూల్‌లో క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు



తిమ్మాజిపేట: ఆవంచలో ఓటు వేసేందుకు బారులుతీరిన ఓటర్లు



తెలకపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు



నాగర్‌కర్నూలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

# స్ట్రాంగ్‌రూమ్‌కు చేరుకున్న వీవీప్యాట్లు, ఈవీఎంలు

### -పరిశీలించిన కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, నవంబర్ 30 : జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అనంతరం వీవీప్యాట్లు, ఈవీఎంలు నాగర్‌కర్నూల్‌లోని భద్రతా గోదాం(స్ట్రాంగ్‌రూమ్)కు చేరుకుంటున్నాయి. నెల్లికొండ వద్ద వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన భద్రతా కేంద్రానికి చేరుకోవడంతో కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాలకు సంబంధించిన 802 పోలింగ్ కేంద్రాల నుండి ఎలక్ట్రానిట్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రిసీవింగ్ చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. రాత్రి 9 గంటల తర్వాత కూడా ఈవీఎం రిసీవింగ్ కేంద్రానికి ఒక్కో సెక్టార్ వారీగా బస్సులు చేరుకుంటున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. దాదాపు తెల్లవారుజామున వరకు భద్రత ఈప్రక్రియ కొనసాగనున్నట్లు వెల్లడించారు. కాగా డిసెంబర్ 3వ తేదీన నిర్వహించనున్న కౌంటింగ్‌కోసం చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు గురువారం రాత్రి పరిశీలించారు.

**శాంతంగా ముగిసిన ఎన్నికలు**

అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ చాలా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. మూడు నియోజకవర్గాల్లో 802 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగగా 5 గంటల వరకు 70.83% శాతం ఓటింగ్ పోల్ అయినట్లు, పూర్తిస్థాయి పోలింగ్ శాతం ఎన్నికల సిబ్బంది నివేదికల రిసీవింగ్ అనంతరం తెలియనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ సామరస్యంగా ప్రశాంతంగా జరగడంతో సహకరించిన ప్రజలు, ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఇతర ప్రాంతం నుండి వచ్చిన భద్రతా దళాలు, జిల్లా యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రిసీవింగ్ ప్రక్రియను ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. 8000 మంది ఎన్నికల సిబ్బందికి ఏర్పాటు చేసిన రాత్రి భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఏ ఒక్కరికి ఇబ్బందులు లేకుండా రిసీవింగ్ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.ఆయన వెంట నాగర్ కర్నూల్ రిటర్నింగ్ అధికారి వెంకట్రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసులు, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, ఏపీఆర్ఓ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



భద్రతా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**B.Ed Seats available for low fee**

VENKATA SAI COLLEGE Devarakadra

9014633902

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794